‘జగనన్న సురక్ష’తో అర్హులకు న్యాయం

● మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

మందస: జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులైన పేదలందరికీ న్యాయం జరుగుతుందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గిరిజన పంచాయతీ చీపి గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. జగనన్న సురక్షతో పౌరసేవలు, సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. సాంకేతిక కారణాలతో కొంతమందికి సంక్షేమ పథకాలు, పౌరసేవలు అందలేదని, శతశాతం అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేయాలన్న ఉద్దేశంతో ప్రజల వద్దకే రావడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేకంగా అందజేస్తున్న పథకాలను వివరించారు. చీపి సర్పంచ్ సవర లక్ష్మీప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు సొర్ర డిల్లేశ్వరరావు, వైఎస్సార్‌హెచ్‌యూ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మీనారాయణ, సవర చిరంజీవి, సచివాలయాల మండల కన్వీనర్ చింతాడ గణపతి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, ప్రత్యేకాధికారి బి.లవరాజు, తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, హెచ్‌ఓ సీహెచ్ శంకర్‌దాసు, డిప్యూటీ తహసీల్దార్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.



మందస: చీపిలో సమస్యలు పరిష్కరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

గొరకల మనీషా, పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్, డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు, ఈవోపీఆర్డీ మెట్ట వైకుంఠరావు, తహసీల్దార్ మధుసూదనరావు పాల్గొన్నారు.

320 సర్టిఫికెట్ల అందజేత

పలాస: ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. రంగోయిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచి గేదెల లక్ష్మీకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మామిడిమెట్టు, గురుదాసుపురం పంచాయతీలకు చెందిన వివిధ వర్గాల ప్రజల నుంచి కుల, జనన, మరణ, మ్యుటేషన్స్ తదితర 320 దరఖాస్తులను నమోదు చేసి వారికి వెంటనే ఆయా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఎవరు చేయని, చేయలేని సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు మచ్చ రత్నాలు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి, ఎంపీపీ ఉంగ ప్రవీణ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి దువ్వాడ రవి, ఎంపీటీసీ సభ్యురాలు

లబ్ధిదారులకు రక్ష

టెక్కలి: జగనన్న సురక్ష కార్యక్రమం అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి రక్షణగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. లింగాలవలసలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని పలువురు లబ్ధిదారులకు ఉచితంగా వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, ప్రత్యేకాధికారి రఘునాథరావు, ఎంపీడీవో హెచ్.వి. రమణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

●బూరగాం కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ ఎల్.సంజీవరావు, ఎంపీటీసీ సభ్యురాలు జె.జయలక్ష్మి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

కంచిలి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు అన్నారు. జాడుపూడి సచివాలయం పరిధిలో జాడుపూడి, పెద్దకొజ్జిరియా గ్రామాల ప్రజలతో నిర్వహించిన సభలో వారు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. అర్హులందరికీ సంక్షేమాన్ని చేరువ చేయడమే ధ్యేయమన్నారు.

●మకరాంపురం, చిన్నకొజ్జిరియా పంచాయతీల ప్రజలతో మకరాంపురంలో జగనన్న సురక్ష సభను నిర్వహించారు. దరఖాస్తుదారులకు మంజూరు చేసిన సర్టిఫికెట్లను అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ నేత ఇప్పిలి క్రిష్ణారావు, మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొణపల సురేష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు, జాడుపూడి సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ కె.అప్పలస్వామి, తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో సీహెచ్. శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా జగనన్న సురక్ష

వజ్రపుకొత్తూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కారదర్శి పాలిన శ్రీనివాసరావు అన్నారు. అమలపాడు సచివాలయంలో సర్పంచ్ దున్న రత్నంబాలరాజు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. 94 ధ్రువపత్రాలు మంజూరు చేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దున్న వీరస్వామి, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, మండల ప్రత్యేకాధికారి మట్ట రవికృష్ణ, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి మేలు

కోటబొమ్మాళి: జగనన్న సురక్షతో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని ఎంపీపీ రోణంకి ఉమ అన్నారు. లఖందిడ్డి-1 సచివాలయం పరిధిలోని గంగరాంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 379 మంది లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువపత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, సర్పంచ్ పేడా డ వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.మల్లయ్య, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ప్రత్యేకాధికారి మంద లోకనాథం పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం

నందిగాం: ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి వారిని ఆర్థిక పరిపుష్టి కలిగించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. హరిదాసుపురంలో సర్పంచ్ కణితి ధనలక్ష్మి ఆధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పలాస ఆర్డీవో తమరాల సీతారామమూర్తితో కలిసి తిలక్ పాల్గొని మాట్లాడారు. 156 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. మండల ప్రత్యేకాధికారి మురళీక్రిష్ణ, ఎంపీడీవో శివప్రసాద్, డీటీ భాగ్యలక్ష్మి, లట్టిగాం పీఏసీఎస్ ఆధ్యక్షుడు కురమాన బాలికృష్ణారావు, ఎంపీటీసీ సభ్యురాలు తరినమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

సోంపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని.. దానికోసమే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. బెంకిలిలో జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, ఇస్కలపాలెం సచివాలయ పరిధిలో ఎంపీపీ నిమ్మన దాస్ ఆధ్వర్యంలో సమావేశాలు జరిగాయి. డీపీవో రవికుమార్, పలాస ఆర్డీఓ టి.సీతారామమూర్తి, ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమం అమలు

కవిటి: పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుకు జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతోందని నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కవిటి-1, రాజపురం-1 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమాల్లో మాట్లాడారు. ఎంపీడీవో పి.సూర్యనారాయణ, తహసీల్దార్ పి.శేఖర్, నాయకులు కె.ప్రకాష్, వై.నీలయ్య, పి.నేతాజీ పాల్గొన్నారు.



పలాస: లబ్ధిదారునికి సర్టిఫికెట్ అందజేస్తున్న మంత్రి అప్పలరాజు



టెక్కలి: బూరగాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ సరోజనమ్మ



కంచిలి: జాడుపూడిలో సర్టిఫికెట్ అందజేస్తున్న పిరియ సాయిరాజ్



కంచిలి:మకరాంపురంలో కులధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



వజ్రపుకొత్తూరు:ధ్రువపత్రాలు అందిస్తున్న పాలిన శ్రీనివాసరావు తదితరులు



కోటబొమ్మాళి: గంగరాంలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రోణంకి ఉమ తదితరులు



నందిగాం: సర్టిఫికెట్లు అందజేస్తున్న పేరాడ తిలక్, ఆర్డీఓ సీతారామమూర్తి తదితరులు



సోంపేట: బెంకిలిలో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్



సోంపేట: ఇస్కలపాలెంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



కవిటి: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

క్లుప్తంగా

క్రికెట్ క్రీడాకారులకు దుస్తుల వితరణ



క్రీడా దుస్తులతో క్రికెట్‌క్లబ్ సభ్యులు

కవిటి: కవిటిలోని చింతామణి క్రికెట్ క్లబ్ సభ్యులకు క్రీడా దుస్తులను వితరణగా శనివారం అందజేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు, ఉషోదయ సంఘం అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రూ.15 వేలు విలువ చేసే క్రీడాదుస్తుల్ని సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్యులు ప్రాణదాతలు

ఇచ్ఛాపురం రూరల్: మానవజాతి మనుగడలో ప్రాణదాతలుగా నిలుస్తున్న వైద్యులు కనిపించే దేవుళ్లు అని ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి సుహాస్‌చంద్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు అందించే సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయురాలు జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

15వ తేదీలోగా స్వామిత్ర సర్వే పూర్తి

కోటబొమ్మాళి: స్వామిత్ర సర్వేను ఈనెల 15వ తేదీలోగా పూర్తిచేయాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ ఆదేశించారు. కొత్తపేట సచివాలయంలో స్వామిత్ర సర్వేపై సిబ్బందితో శనివారం సమీక్షించారు. ఇప్పటి వరకూ కొత్తపేట పంచాయతీలో 750 గృహాలకు సర్వేను పూర్తిచేసినట్లు పంచాయతీ కార్యదర్శి పి.నిర్మల, వీఆర్వో టి.రాము వివరించారు. ఈ సందర్భంగా సర్వే మ్యాప్‌లను డీఎల్‌పీవో పరిశీలించారు. అంతకు ముందు సచివాలయ సిబ్బంది హాజరు, రికార్డులను కూడా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంటు శరత్ బాబు, గ్రామ సర్వేయర్ జి.సీతారత్నం, మహిళా పోలీస్ స్వాతి పాల్గొన్నారు.

భైరిసారంగపురంలో పశువైద్య శిబిరం

మందస: సీజనల్ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని మందస, హరిపురం పశు వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతి అన్నారు. భైరిసారంగపురం పంచాయతీలో శనివారం ప్రత్యేక శిబిరం నిర్వహించి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ.. తొలకరి వర్షాలు కురిసే సమయంలో పాడి పశువులకు ప్రాణాంతకమైన గొంతు, జబ్బవాపు, చిటిక వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటి వరకు మండలంలో 3,260 డోసులను పశువులకు వేశామని, ఐదువేల డోసులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రట్టి సరస్వతి, ఎంపీటీసీ సభ్యురాలు మట్ట లక్ష్మమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.లింగరాజు, మురపాల నారాయణరావు, బేపల తిరుపతి, ఎం.షణ్ముఖరావు పాల్గొన్నారు.

అనాథాశ్రమమంలో వైద్య సేవలు

కాశీబుగ్గ: కోసంగిపురం కూడలిలోని అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న వారికి పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అగ్గున మేఘన డాక్టర్ డే సందర్భంగా శనివారం వైద్య సేవలు అందించారు. ఆశ్రమ ఆవరణలోని గోశాలను సందర్శించారు.

కిడ్నీ వ్యాధి నియంత్రణకు కృషి

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న కిడ్నీ మహమ్మారి నియంత్రణకు పని చేస్తున్నామని క్యూర్ సీకెడియూ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ బాలాజీ అన్నారు. చీపురుపల్లి పంచాయతీ ఎం.గడూరులో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్, జార్జ్ ఇనిస్టిట్యూట్ గోబల్ హెల్త్ సంయుక్తంగా క్యూర్ సీకెడియూ ప్రాజెక్ట్ గోడ పత్రికలను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్దాన ప్రాంతంలోని కిడ్నీ బాధితులను గుర్తించి మందులు అందజేత, రక్త, నీటి పరీక్షలు చేస్తున్నామన్నారు.

ఘనంగా జనజాగృతి వార్షికోత్సవం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జనజాగృతి సాంస్కృతిక సమాఖ్య ఏడో వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు తెప్పల కృష్ణమూర్తి, అధ్యక్షుడు ఎల్.వి.చలం సమక్షంలో కార్యక్రమం నిర్వహించి పలువురు కళాకారులను సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఎంపీడీవో రమేష్‌నాయుడు, కౌన్సిలర్ శర్వాణ గీత, మండులూరి కోటేశ్వరరావు, గొర్లె నాగేశ్వరరావు పాల్గొన్నారు. కూచిపూడి, కథాకళి నృత్యాలు ప్రేక్షులను అలరించాయి.

సామాజిక ఆస్పత్రిలో వైద్యుల దినోత్సవం

కాశీబుగ్గ: వైద్యులు దేవుడితో సమానమని పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్ అన్నారు. సీహెచ్‌సీలో వైద్యుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను దుశ్శాలువతో సత్కరించారు. సూపరింటెండెంట్ అగ్గున మేఘన, వైద్యులు చిన్నంనాయుడు, రఘురావు, కిరణ్‌కుమార్, అశ్విణి, అరుణ కుమారి పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’ను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్

సంతబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ అన్నారు. బోరుభద్ర గ్రామంలో ఈ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల వినతులను పరిష్కరించడం, అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధిచేకూర్చే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి అర్హులకు అందజేయడం, సమస్యల పరిష్కరం, 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేయలన్నారు. జిల్లాలోని 732 గ్రామ సచివాలయాల్లో ఈ నెల 27వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రభుత్వ సేవలు అందించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామనే భరోసాను ప్రజలకు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా 44 మందికి వివిధ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, స్థానిక సర్పంచ్ బి.లక్ష్మీకాంతం, జేఎస్‌సీ చైర్మన్ ఎం.భాస్కరరెడ్డి ఉన్నారు.



సర్టిఫికెట్లను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్, నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

మహిళలు జీవనోపాధి పెంపొందించుకోవాలి

ఇచ్ఛాపురం: మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధిని పెంపొందించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని దినవారి బజారు సమీపంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ని శనివారం ప్రారంభించారు. అనంతరం విక్రయానికి ఉంచిన వివిధ రకాల వంటకాలు, చేతితో తయారు చేసిన వస్తువులు, టెక్స్‌టైల్స్ తదితర ప్రొడక్టులను రాజలక్ష్మి పరిశీలించారు. మున్సిపాలిటీలోని 23 వార్డులకు చెందిన 31 ఎస్ఎల్ఎఫ్‌లకు చెందిన మహిళాసంఘాల సభ్యులు, వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బచ్చు జగన్నాథం, కె.దిలీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రకాశరావు పట్నాయక్, నీలాపు ఢిల్లీ, మెప్మా సీఎంఎం జానకీరామారావు, సీవోలు బాలరాజు, సంతోష్ పాల్గొన్నారు.



వస్తువులను పరిశీలిస్తున్న రాజలక్ష్మి

అమ్మఒడిని సద్వినియోగం చేసుకోండి

కవిటి: విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మఒడి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగంచేసుకోవాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శిలగాం ఉన్నతపాఠశాలలో శనివారం జరిగిన అమ్మఒడి వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ కడియాల పద్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.నీలయ్య, పార్టీ నేతలు పాండవ చంద్రశేఖర్, పులకల శ్రీరాములు, పీఎంతిలక్, బాబూరావు, రవిప్రధాన్ పాల్గొన్నారు.

కంచిలి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక వంటి ఎన్నో మంచి పథకాలను అందిస్తున్నారని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన అమ్మఒడి వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, వైఎస్సార్‌సిపి నేత ఇప్పిలి కృష్ణారావు, మండల విద్యాశాఖాధికారులు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి బెహరా పాల్గొన్నారు.



కవిటి: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

విద్యకు ప్రాధాన్యం

ఇచ్ఛాపురం రూరల్: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. విద్యార్థి అవసరాలకు అందజేస్తున్న అమ్మఒడి పథకం నిధులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తశాసనాం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జగనన్న అమ్మఒడి వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎ.చిరంజీవిరావు పాల్గొన్నారు.

మంత్రికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు



మంత్రి అప్పలరాజుని సత్కరిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: రాష్ట్రమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు డాక్టర్స్ డే సందర్భంగా పలువురు శనివారం శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకార ఐక్యవేదిక నాయకులు మంత్రిని తన స్వగృహంలో దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు చొక్కరి నరహరి, అంబటి ఆనందరావు, కొమర దేవరాజు, నెయ్యిల భగీరథ, తామాడ తులసి, బొంపల్లి సునీల్‌వర్మ, దేవా, పల్లేటి నాయుడు ఉన్నారు.

ఆస్పత్రికి వెళ్లి.. పింఛన్ అందజేసి..



పోతయ్యకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ వేణు

కంచిలి: కొల్లూరు పంచాయతీ గుండాం గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛను లబ్ధిదారుడు పైల పోతయ్య సోంపేటలోని ఆరోగ్య వరం కంటి ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో వలంటీరు గుళ్లపల్లి వేణు ఆస్పత్రికి శనివారం వెళ్లి పోతయ్యకు పింఛన్‌ను అందించి ఆదర్శంగా నిలిచారు.

పెదంచలలో వైద్య శిబిరం

కాశీబుగ్గ: పెదంచల గ్రామంలో శనివారం రెంటికోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 90 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. పంచాయతీ సర్పంచ్ ఒడిశి రామారావు, ఎంపీటీసీ సభ్యుడు తలగాన శ్రీరాములు, సచివాలయ కార్యదర్శి రవికుమార్ హెచ్‌వీ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

డిజిటల్ సేవలు పరిశీలించిన మంత్రి

కాశీబుగ్గ: గురుదాసుపురం సచివాలయం పరిధిలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం సచివాలయం డిజిటల్ కార్యదర్శి సీటులో కూర్చుని దరఖాస్తులను పరిశీలించారు.

మంచిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతివ్వండి

● టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
● తర్లిపేటలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’

కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రతిఒక్కరికీ మంచిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అందరూ మద్దతిచ్చి ఆశీర్వదించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. తర్లిపేట గ్రామంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని తెలియజేయడంతోపాటు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, రైతు సమాఖ్య జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, జేసీఎస్ కన్వీనర్ గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, బలగ సూర్యారావు, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, కె.కృష్ణారావు, ఎస్.అప్పలస్వామి, బమ్మిడి గణపతి, బెవర ఆనందరావు, ఎస్.వి. రమణ, బమ్మిడి శ్రీనివాసరావు, తోట సింహాచలం, మెట్టు వాసు, పేడాడ విలాస్, ఎస్.శేషగిరిరావు, పంగ చందరరావు, ఎ.సురేష్, ఎంపీటీసీ సభ్యుడ బగాది దివాకర్, పూజారి సత్యం చుక్క లోకనాథం పాల్గొన్నారు.



వృద్ధురాలికి సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

సూదికొండలో జగనన్న సురక్ష సర్వే

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండలో శనివారం జగనన్న సురక్షపై సర్వే నిర్వహించారు. కౌన్సిలర్ శిష్టు బృందావతి, మున్సిపల్ అధికార ప్రతినిధి గోపీల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. ఏడో తేదీన ఇక్కడ జరగనున్న కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేయనున్నట్టు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న దృశ్యం

అబద్ధాలకు అంబాసిడర్ చంద్రబాబు

● మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: గత ఎన్నికల సమయంలో 600 హామీలతో ప్రజలను మోసగించిన చంద్రబాబు అబద్ధానికి అంబాసిడర్‌గా నిలిస్తే.. ప్రతిపక్ష హోదాలో చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసి నమ్మకానికి బ్రాండ్‌గా నిలిచారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. అక్కుపల్లిలో శనివారం నిర్వహించిన ‘జగనన్న సురక్ష’కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండంతో చంద్రబాబు మోసపూరిత హామీలకు తెరలేపుతున్నారని వీటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కౌలు రైతులకు అర్హత పట్టాలు, ఇతర సర్టిఫికెట్లను అందజేశారు. సర్పంచ్ లండ రామలింగం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, ఇన్‌చార్జి వడ్డి కరుణకర్, ఎంపీటీసీ సభ్యురాలు మడ్డు పరమేశ్వరి, సర్పంచ్‌లు డొంక ఉష, పిట్ట గీతారాణి, ప్రత్యేక అధికారి మట్ట రవికృష్ణ, తహసీల్దార్ బి.అప్పలస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు

ఇచ్ఛాపురం రూరల్: ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు రూరల్ ఎస్సై వి.రమేష్ చెప్పారు. భవానీపురం, ఈదుపురం, బెన్నుగానిపేట ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, బుల్లెట్ కెమెరాలను శనివారం ఏర్పాటు చేశారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాలు కావడంతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశామన్నారు.